PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....


ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 40, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, మంగళవారం - 31- మార్చి - 2026 , వెల రూ.5/-

## హర్మూజ్ జలసంధిలో ఊరట... 20 చమురు నౌకలకు ఇరాన్ అనుమతి!



'ఇరాన్ ఒక గొప్ప దేశం. వారు మమ్మల్ని గౌరవిస్తున్నారు

యుద్ధ భయాలతో ఆకాశాన్నంటిన ముడిచమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది

2లో

## ఎమ్మెల్సీ పదవికి నితీశ్ కుమార్ రాజీనామా

రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఒక వ్యక్తి రెండు సభల్లో సభ్యుడిగా ఎన్నికైనప్పుడు 14 రోజుల గడువులోపు ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాలి



1985లో ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించి, వాజపేయి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేసి, 2005లో తొలిసారి బీహార్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. అయితే 2013 తర్వాత ఆయన రాజకీయ ప్రస్థానం

2లో

## తమిళనాడు రాజకీయాల్లో కీలక ఘట్టం.. నామినేషన్ వేసిన విజయ్



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ

ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది

విజయ్ నామినేషన్ కార్యక్రమానికి ఊహించని రీతిలో ప్రజా స్పందన



## రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో పవన్ కల్యాణ్ వంటి నేతల పాత్ర కీలకం

- పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయం

అమరావతి: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న మిగతా.. 2లో

## హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని నెంబర్ వన్‌లో నిలబెడతాం

### అర్బన్ కింద కేంద్రం ఇచ్చిన డబ్బులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసింది

- " గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది
- పోలవరాన్ని నాశనం చేసింది. గోదావరి పుష్కరాల కంటే ముందే.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- సాంకేతికతతో ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నాం. మనమిత్ర, వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం
- డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు ఇస్తాం



తిరుపతి: పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. మిగతా.. 2లో

## ఇది మా మత్స్య సంపద...

### ఇతర రాష్ట్రాల జాలర్లు రావడం కరెక్ట్ కాదు



- పొరుగు రాష్ట్రాల జాలర్ల చొరబాట్లను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం
- అవసరమైతే మరో నాలుగు గస్తీ బోట్లను కూడా పంపించి తీర ప్రాంత నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తాం
- "మనకు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మన మత్స్య సంపద మన మత్స్యకారులకే చెందాలి

అమరావతి: ఇతర రాష్ట్రాల జాలర్లు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగించడం ఏమాత్రం సరికాదని, ఇక్కడి మత్స్యకారుల జీవితాలను దెబ్బతీసే ఈ చర్యలను ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి మిగతా.. 2లో



## కేసీఆర్ ను గృహ నిర్బంధం చేశారనేది నా అనుమానం

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారని అందరూ భావిస్తున్నారని... కానీ, ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారేమో అనేది తన అనుమానం అని అన్నారు. రావణుడి వల్లే రాముడి గొప్పతనం ఏమిటో తెలిసిందని... అలాగే కేసీఆర్ ఉండటం వల్ల తనకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ నేత కె. లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అవి అవగాహన లేని వ్యాఖ్యలని, లక్ష్మణ్ ఎలా డాక్టర్ అయ్యారో అర్థం కావడం లేదని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినా భౌగోళికంగా గ్యాప్ అలాగే ఉంటుందని, ఈ విషయంలో తెలంగాణను తెలివిగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. సీట్ల పెంపు విషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని అన్నారు. కేంద్రానికి కేవలం ఐదు ఉత్తరాది రాష్ట్రాల సీట్లు సరిపోతాయని, అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీట్ల పెంపులో ఈ వ్యత్యాసం కొనసాగితే భవిష్యత్తులో బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలకు రాజకీయంగా అవకాశాలు ఉండవని, దేశంలో నియంత పోకడలు పెరుగుతాయని సెటైర్లు వేశారు.

## ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థ

### 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలి

- నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం
- దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది
- దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు
- రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి



హైదరాబాద్: నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం మిగతా.. 2లో



## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- 'మిలియన్ మార్చ్' సందర్భంగా నమోదైన పాత కేసుల వ్యవహారం మరోసారి తెరపైకి
- ఈ కేసులను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు
- పూర్తి వివరాలతో కూడిన 'కౌంటర్' దాఖలు చేయాలని ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత పోలీసు అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది

రెండున్నర లక్షల మంది పేదలతో గృహ ప్రవేశం చేయించిన చంద్రబాబు

పేదల ముఖాల్లో ఆనందం చూస్తుంటే నా జన్మ ధన్యమైందనిపిస్తోంది

రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మంది లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత భారీ స్థాయిలో గృహ ప్రవేశాలు

పంపిణీ చేసిన ఇళ్లలో 1,00,875 టిడ్కో గృహాలు... 1,50,018 సాధారణ గృహాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి జిల్లా నాయుడుపేట వేదికగా రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మంది లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసి, వారితో గృహ ప్రవేశాలు చేయించారు. మిగతా.. 2లో

## మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయండి

### గవర్నర్ ను కోరిన బీఆర్ఎస్ నేతలు

అక్రమ మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయి

మంత్రికి సంబంధించిన అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆధారాలను గవర్నర్‌కు సమర్పించిన బీఆర్ఎస్ నేతలు

రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడుతోంది

జంట జలాశయాల పరిరక్షణ ప్రాంతాల్లో సైతం మైనింగ్ చేస్తోంది



హైదరాబాద్: తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అక్రమ మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయని, ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మిగతా.. 2లో

## థ్యాంక్యూ త్రిస్సూర్.. అంటూ వీడియో పంచుకున్న ప్రధాని మోదీ

- త్రిస్సూర్ ప్రజలు తనకు అందించిన అపూర్వ స్వాగతంపై ఆయన హర్షం వ్యక్తం
- కేరళ రాజకీయాల్లో రాబోయే మార్పునకు సంకేతం
- కేరళ ప్రజల ఆశీస్సులు తనకు కొత్త శక్తిని ఇచ్చాయి



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కేరళ పర్యటనను విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా త్రిస్సూర్ ప్రజలు తనకు అందించిన అపూర్వ స్వాగతంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. త్రిస్సూర్‌లో ఆదివారం జరిగిన ర్యాలీ భారీ విజయం సాధించడంపై అక్కడి ప్రజలకు మిగతా.. 2లో

## బి. సి. లను చట్టసభల్లో కూర్చోపెట్టిన ఘనత ఎన్. టి. ఆర్. చంద్రబాబు నాయుడి కే దక్కుతుంది

**- తెలుగుదేశం పార్టీ నాయకులు శంకరబాబు, శివరామప్రసాద్ గౌడ్, మొక్కపాటి శ్రీనివాస్ లు**



పెనమలూరు, మార్చి 30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కొరకు స్థాపించిన మన తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల ప్రస్థానంలో ప్రతి అడుగూ ప్రజల కోసమేనని, బీసీలను తలెత్తుకునేలా చేసి చట్టసభల్లో కూర్చోబెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ కు చంద్రబాబుకు దక్కుతుందని కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ సభ్యుడు వెలగపూడి శంకరబాబు, శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్,గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు మొక్కపాటి శ్రీనివాస్ లు అన్నారు. సోమవారం యనమలకుదురు గ్రామంలోని అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం యనమలకుదురు లాకులు సెంటర్లో అంబేద్కర్ బొమ్మ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగు నేలపైనే కాదు, భారతదేశ రాజకీయ చరిత్రలోనే ప్రత్యేకత సంతరించుకుంది. పసుపు జెండా ప్రపంచ వ్యాప్తంగా రెపరెపలాడింది. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తలు, కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. ఎన్నో ప్రత్యేకతలు తెలుగుదేశం పార్టీకి సొంతం. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఆరు కోట్ల ఆంధ్రుల అభ్యున్నతి లక్ష్యంగా స్వర్గీయ అన్న ఎన్టీఆర్ ఆశయసాధనగా చంద్రన్న నాయకత్వంలో అప్రతిహతంగా సాగిపోతున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు. తెలియజేస్తూ మనమందరం కూడా తెలుగు జాతి సమగ్ర అభివృద్ధి కోసం అంకితభావంతో నిరంతరం కృషి చేద్దాం. క్రమశిక్షణ, విలువలతో కూడిన రాజకీయాలకు పునరంకితమవుదాం. తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతానికి నిస్వార్థంగా నిర్మిద్దాం యువనేత నారా లోకేష్ గారి నేతృత్వంలో కార్యకర్త అధినేతగా సంకల్పంతో మనమందరం కూడా కలిసికట్టుగా పార్టీ కోసం కలిసి నడుద్దాం పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, భూఖ్య రాజ, బిచ్చాలి, బెజవాడ శివయ్య , సంపర శేఖర్, కుక్కలిగడ్డ సంగీతరావు, వెలగపూడి రాజశేఖర్, కళ్యాణపు శ్రీనివాసరావు, బలగం కొండ, సింగం సుబ్రహ్మణ్యం, ఉమా రామాను యువరాజు, ఎడ్లపల్లి సురేష్, గఫర్, తాడిశెట్టి ప్రసాద్, బుంగ బాలస్వామి, సబ్జా ఏడుకొండలు, చిరావూరి ఆదిశేషు, వీరంకి నంది శశికాంత్, సైకం చైతన్య మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేసేది కూటమి ప్రభుత్వమే

**- పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్**



పెనమలూరు, మార్చి 30,( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయడం కోసం కూటమీ ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రణాళిక బద్ధంగా పూర్తి చేస్తుందని శాసనసభ్యులు బోడే ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గం,తాడిగడప మున్సిపాలిటీ, తాడిగడప లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం సహకారంతో నూతనంగా నిర్మించుకున్న గృహాన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ పేదవాడు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవడం ఆ కుటుంబానికి ఒక గొప్ప ఆనందకరమైన క్షణమని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వంలో పూర్తికాని ఇల్లు,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తి చేసిన ఇల్లును సామూహిక గృహప్రవేశం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ముఖ్యంగా గత ప్రభుత్వంలో లబ్ధిదారుల నుంచి డబ్బులు తీసుకొని 80 శాతం టిడ్కో ఇల్లును నిర్మించి వదిలేశారు.కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తి చేసే లబ్ధిదారులతో గృహప్రవేశం చేసి ఇంటి తాళాలు ఇచ్చామన్నారు. గత వైసిపి ప్రభుత్వం, గృహ,ధాన్యం, ఎన్ఆర్జిఎస్,జలజీవన్,ఇలా అన్ని వ్యవస్థల నిధులను ఇష్టానుసారంగా దుర్వినియోగం చేయడంతో కూటమి ప్రభుత్వంపై భారం పడిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టుకుంటూ, ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామన్నారు. సొంత భూమి కలిగిన లబ్ధిదారులకు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రెండు లక్షల 40 వేలు లోనుని ఏప్రిల్ నెలలో అందజేయబోతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పీత గోపీచంద్, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు, మేడసాని రత్నకుమారి, తుమ్మల రామకుమార్, నర్ర చంటి మత్రపు విశ్వ కూటమి నాయకులు,కార్యకర్తలు,అధికారులు,తదితరలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దు

**- ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి - మదన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఐ ఆసుపత్రిలో ముగిసిన జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరం**



అనంతపురం, నేటి శుభోదయ :::వర్కింగ్ జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని నిర్లక్ష్యంగా ఉండకూడదని అని ప్రమాదకరమని జర్నలిస్టుల సంక్షేమం , అభివృద్ధి, ఆరోగ్యమే లక్ష్యంగా రాబోవు రోజుల్లో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మరింతగా పనిచేస్తుందని జర్నలిస్టులు అందరూ ఐకమత్యంగా ముందు కెళ్లేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న వర్కింగ్ జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు సమావేశం మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి పాల్గొని జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అనంతపురం జిల్లాలో ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణా సహకారంతో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకి మొట్టమొదటిసారిగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించామని పెద్ద ఎత్తున జర్నలిస్టులు, కుటుంబాలు ఉపయోగించు కున్నారని వారికి అభినంది స్తున్నామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. రెండు రోజులపాటు జరిగిన ఉచిత కంటి శిబిరంలో పరీక్షలు అనంతరం జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు రెండో విడతలో కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని మూడో విడతలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి వివరించారు. రాబోవు రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని అనంతపురం జిల్లాలో నిర్వహించి జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ పని చేస్తుందని అన్నారు. డాక్టర్ మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచిత కంటి వైద్య శిబిరం మా హాస్పిటల్ లో నిర్వహించడం అభినందనీయమని ఎందుకోసం కృషి చేసిన రవికాంత్ రమణ కి రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకి రెండు రోజులపాటు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించామని కంటికి సంబంధించిన డ్రాప్స్ ఇతర మందులు అన్ని ఉచితంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో షాకీర్, బాలు, కుల్లాయి స్వామి, సాయి, నాని, రఘు, వెంకట్, శంకర్, శ్రీనివాసులు, విజయ్, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు. రెండో రోజు పెద్ద ఎత్తున జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఉచిత కంటి శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ మరియు డయాగ్నొస్టిక్ సెంటర్లలలో అనధికారికంగా రక్తం తీస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు

**- ప్రైవేట్ దయాగ్నస్టిక్ సెంటర్లకు హాస్పటల్ కి ఆర్ఎంపీలకు కు బ్లడ్ బ్యాగులను అందిస్తున్నది ఎవరు**

**- తనిఖీలు నిర్వహించి పర్యవేక్షించాల్సిన డ్రగ్ అధికారులు ఎక్కడ!!!**






తాడిపత్రి మార్చి 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :ఆపదలో ఉన్న వారిని కాపాడాల్సిన వారే జలగల్లా పట్టిపీడిస్తున్న ఉదంతం తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ లో చోటు చేసుకుంటుంది. ప్రస్తుతం చాలామంది రక్తం కొరతతో , పలు అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ హాస్పిటల్ గడప ఎక్కాల్సి వస్తోంది. గ్రామాలలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్ల వద్ద చికిత్స తీసుకుని అయినా తగ్గకపోవడంతో పట్టణంలోని హాస్పిటల్స్ కి రోగులు క్యూ కడుతున్నారు. ఇక్కడే హాస్పిటల్స్ వారి పంట పండుతోంది. వచ్చినవారికి అన్ని రకాల పరీక్షలు చేసిన తర్వాత రక్తం తక్కువ ఉంది ఎక్కించుకోవాలి అని చెప్పి రక్తదాతలను తెచ్చుకోండి అని చెబుతున్నారు. బ్లడ్ బ్యాంకులలో స్టాక్ ఉన్న కూడా తెచ్చుకుంటామని అడిగిన మా దగ్గరి కే రక్తదాతలను తెచ్చుకోండి ఇక్కడే రక్తం తీసి ఎక్కిస్తామని చెబుతున్నారు. సరైన సర్టిఫైడ్ లేకుండా ల్యాబ్ టెక్నీషియన్లతోనే రక్తదాతలతో రక్తం తీసుకుని పేషెంట్లకు ఎక్కించడం జరుగుతుంది. పేషెంట్లకు రక్తం ఎక్కించేటప్పుడు ఏదైనా పొరపాటు జరిగి మితిమీరితే అప్పుడు అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకెళ్లండి మా చేతుల్లో ఏమీ లేదు అని చేతులెత్తేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. సరైన అవగాహన లేని ల్యాబ్ టెక్నీషియన్ల తో రక్తం తీయించడం, సరైన పరీక్షలు నిర్వహించకపోవడం వల్ల మరియు సరైన వైద్యులు లేకుండా రక్తం ఎక్కించడం నేరమని తెలిసిన కాసుల కక్కుర్తి వారిని ఆ పని చేయిస్తోంది. బ్లడ్ బ్యాంకుల్లో నుంచి రక్తం తెచ్చుకుంటామని పేషెంట్ తరపు బంధువులు తెలిపిన అక్కడ ఎప్పుడో స్టాక్ ఉంటుంది మా దగ్గర కు రక్తదాతను పిలుచ్కు వస్తే వెంటనే తీసి వెంటనే సదరు పేషెంట్ కు ఎక్కిస్తామని అలా మీకు ఫ్రెష్ బ్లడ్ అందుతుంది అని పేషంట్ బంధువులకు సలహా ఇచ్చి అనధికార బ్లీడింగ్ కు ఊతమిస్తున్నారు. అధికారికంగా అందించాల్సిన బ్లడ్ ప్యాకెట్లను ప్రైవేట్ హాస్పిటల్స్, ల్యాబ్ లకి సరఫరా చేస్తున్నది ఎవరు, రక్తదాతలకు బ్లడ్ బ్యాంకులలో తీయాల్సిన రక్తాన్ని ల్యాబ్ టెక్నీషియన్లతో హాస్పిటల్ లోనే తీస్తున్న ఇవన్నీ తెలిసిన ఉన్నతాధికారులు ఏమీ పట్టనట్లు ఉండడం ఏమిటో దేవుడికే ఎరుక!!!!

చివరిగా

రక్తాన్ని బ్లడ్ బ్యాంక్ బయట ల్యాబ్ లేదా ఇతర చోట్ల నుంచి తీసుకోవడం చాలా జాగ్రత్తగా ఆలోచించాల్సిన విషయం.ఎందుకు బ్లడ్ బ్యాంక్ నుంచే తీసుకోవాలి? బ్లడ్ బ్యాంక్లో:రక్తం పూర్తిగా పరీక్షించబడుతుంది.హెచ్ఐవి,హెపటైటిస్ బి, హెపటైటిస్ సి వంటి ప్రమాదకర వ్యాధుల కోసం స్క్రీనింగ్ చేస్తారు.రక్త గ్రూప్ సరైనదిగా మ్యాచ్ చేస్తారు.శుభ్రత (స్టెరిలిటీ) కచ్చితంగా పాటిస్తారు. అంటే సురక్షితమైన రక్తం మాత్రమే ఇస్తారు.బయట ల్యాబ్ లేదా తెలియని చోట్ల తీసుకుంటే ప్రమాదాలు రక్తం పూర్తిగా పరీక్షించకపోవచ్చు.ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.తప్పు రక్త గ్రూప్ ఇవ్వబడే అవకాశం ఉంది.నిల్వ (స్టోరేజ్) సరిగ్గా ఉండకపోవచ్చు.ఇవి రక్తం ఎక్కించే వారికి ప్రాణాపాయం కలిగించవచ్చు.బ్లడ్ బ్యాంక్ బయట నుంచి రక్తం తీసుకోవడం రిస్క్ ఎక్కువ. కాబట్టి సురక్షితమైన మార్గం బ్లడ్ బ్యాంక్ మాత్రమే.

## ప్రజా సమస్యలు పరిష్కరించే నాయకుల పదవి కాలం ముగియడం బాధాకరం

**-పులిగడ్డ గ్రామప్రజల ఆవేదన**



అవనిగడ్డ, మార్చి 30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండే సర్పంచ్, సభ్యుల పదవి కాలం ముగియడం బాధాకరంగా ఉందని పులిగడ్డ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేసారు. సోమవారం పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని ఇంజనీరింగ్ అతిథి గృహం వద్ద ఏర్పాటు చేసిన అభినందన వీడ్కోలు సభలో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, బోర్డు సభ్యులు పదవికాలం ఏప్రిల్ రెండవ తేదీతో ముగుస్తుండడంతో సర్పంచ్ మరియు బోర్డు సభ్యులకు ఘనంగా సన్మానం ఏర్పాటు చేసి వారికి అభినందన వీడ్కోలు చెప్పారు . అవనిగడ్డ ఎంపీడీవో మరియాదేవి మాట్లాడుతూ పులిగడ్డ గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించి అందరి మన్ననలు పొందిన సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. జడ్పీటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సర్పంచ్ అంటే బాధ్యతగా పనిచేసే వ్యక్తిగా విజయ్ తన కర్తవ్యాన్ని నిర్వర్తించి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపించాడని అన్నారు. ఉద్యాన శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ ఎంతోమంది సర్పంచులు చూసాను కానీ విజయ్ ప్రతి ఒకరితో ఆప్యాయంగా ఉంటూ ఎంతో గౌరవంగా అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చేసేవారని అన్నారు. ప్రతి ఒక్కరి అభిమానం పొందారని అన్నారు.ఎంపీపీ తుంగల సుమతీదేవి మాట్లాడుతూ నాయకుడు అంటే ప్రజలు సమస్యల్లో ఉన్నప్పుడు, వారికి కష్టాలు వచ్చినప్పుడు అండగా నిలబడి, వారికి ధైర్యం చెప్పి వారికి ప్రతి విషయంలో తోడుండే వ్యక్తి పులిగడ్డ సర్పంచ్ విజయ్ అని అన్నారు. పంచాయతీ ఈవో బి. అనిత మాట్లాడుతూ సర్పంచ్ గ్రామ అభివృద్ధి విషయంలో ముందుండి ప్రతి విషయంలో మాకు సపోర్టుగా ఉండే వారని సమస్య వచ్చినప్పుడు ముందుండి వాటిని పరిష్కరించే విధంగా చేసేవారని చెప్పారు. సర్పంచ్ మరియు ఉపసర్పంచ్, వైస్ ఎంపీపీ గ్రామ అభివృద్ధిలో ఎంతగానో సహాయపడి నడిపించారని తెలిపారు. సర్పంచ్ దాసరి విజయ్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొని వాటిని పరిష్కరించి విజయవంతంగా చేసేమని తెలిపారు. ముఖ్యంగా మంచినీటి సమస్యను, రోడ్ల సమస్యను, వీధిలైట్లు సమస్యను ఇంకా ఎన్నో సమస్యలను పరిష్కరించామని గ్రామానికి సేవ చేసే భాగ్యాన్ని దేవుడువ మరియు ప్రజలు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతివ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అవనిగడ్డ డిప్యూటీ ఎంపీడీవో, ఏవో, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, అవనిగడ్డ మండలం గ్రామపంచాయతీ సెక్రటరీలు,వార్డ్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్యశాఖ అధికారులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదవారి సొంత ఇంటి కల నిజం చేస్తాం

**-గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**-గుడివాడలో పి. ఎం. ఎ. వై. గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**-చక్కటి అవకాశాన్ని పేద వర్గాలు సద్వినియోగం చేసుకోవాలి.**

**-నియోజకవర్గంలో 1310మందికి మంజూరయ్యాయి.**



గుడివాడ, మార్చి30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) రాష్ట్రంలో పేద వర్గాల సొంత ఇంటి కలలో నిజం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.పి. ఎం. ఎ. వై. కింద గుడివాడలో 1310 గృహాలు మంజూరైనట్టు ఆయన వెల్లడించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం 2.0 కింద మంజూరు చేసిన రూ.2.50 లక్షల నిధులతో గుడివాడ పట్టణం 30వ వార్డు వద్దే వారి స్ట్రీట్ లో నిర్మాణం పూర్తి చేసుకున్న పూరేటి వరలక్ష్మి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే రాము నూతన గృహాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చక్కటి ఇంటినీ నిర్మించుకున్నారని అంటూ గృహ యజమాని వరలక్ష్మి కుటుంబ సభ్యులను అభినందిస్తూ ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం హౌసింగ్ శాఖ రూపొందించిన గృహ నమూనా తాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల ఇళ్లను పంపిణీ చేస్తుందన్నారు. ఒక్క గుడివాడ నియోజకవర్గంలో పి. ఎం. ఎ వై పథకం కింద 1310 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. అర్బన్ ప్రాంతంలో ఎంపికైన 455 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2.50 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో ఎంపికైన 855 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2.39 లక్షల ప్రభుత్వ సహాయాన్ని అందిస్తామన్నారు.ప్రభుత్వ చక్కటి అవకాశాన్ని పేద వర్గాలు సద్వినియోగం చేసుకోవాలనీ , అర్హత ఉన్నవారికి నిధులు మంజూరు చేయించే బాధ్యత నాదని ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సోమవారం గృహప్రవేశం జరిగిన వరలక్ష్మి ఇంటిని చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, హౌసింగ్ డి .ఇ. శివప్రసాద్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ నరసింహులు, జనసేన ఇంచార్జ్



బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యాడ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు,టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ , పంద్రాజు సాంబయ్య, చేకూరు జగన్మోహన్రావు, రామి దేని వేణుబాబు, వంగపండు ఆదినారాయణ, దేవాది నాగేశ్వరరావు, లోయ విజయ్,నెరసు కాశి , పోలాసి ఉమయ్య, బోడబల్ల హరిబాబు, వేషపోగు ఇమ్మానియేలు, జనసేన నాయకులు కొదమల గంగాధర్ , హౌసింగ్ ఎ. ఈ. పృధ్వి, స్థానికులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**విశాఖ, గుంటూరుకు కొత్త కలెక్టర్లు**

అమరావతి, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పాలనలో కీలక మార్పులు చేసింది. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుల్లో భాగంగా విశాఖపట్నం, గుంటూరు, కాకినాడ, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు కొత్త కలెక్టర్లు నియమితులయ్యారు.విశాఖపట్నం జిల్లా నూతన కలెక్టర్గా ముట్టింబాకు అభిషిక్త్ కిషోర్ (2015 బ్యాచ్), గుంటూరు జిల్లా కలెక్టర్గా సి.ఎం. సైకాంత్ వర్మ (2015) బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు విశాఖ కలెక్టర్గా ఉన్న ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను కాకినాడ కలెక్టర్గా ప్రభుత్వం బదిలీ చేసింది. కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్గా ఉన్న నిశాంతి టి (2017) పదోన్నతిపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్గా నియమితులయ్యారు.ఇప్పటివరకు కాకినాడ కలెక్టర్గా ఉన్న సగిలి షాన్ మోహన్‌ను ఏపీ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) సీఈవోగా నియమించారు. అల్లూరి జిల్లా కలెక్టర్గా పనిచేసిన దినేష్ కుమార్ ఎ.ఎస్‌ను ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్గా బదిలీ చేశారు. గుంటూరు కలెక్టర్గా ఉన్న తమీమ్ అన్సారియాను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ పోస్టుకు తాత్కాలిక (ఎఫ్ఏసీ) ఏర్పాట్లు చేయాలని ఆ జిల్లా కలెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

## బాధ్యత పెరిగింది సేవచేసే భాగ్యం కలిగింది!..

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాల్యహక్కుల సంరక్షణ కమిషన్ సభ్యులుగాఉండవల్లి గాంధీబాబు!.. బాధ్యతలు స్వీకరణ!..**



వి.ఆర్.పురం,మార్చి30(నేటి శుభోదయ ప్రతినిధి)బాధ్యత పెరిగింది సేవచేసేభాగ్యంకలిగింది. వివరాల్లోకి వెళ్తే ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సభ్యుడిగా,ఉండవల్లి గాంధీబాబు నేడుమంగళగిరిలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషన్ చైర్మన్, అధికారులు పాల్గొన్నారు. ఉండవల్లి గాంధీబాబు, గతంలోసభ్యులుగా బాలలహక్కుల రక్షణ,విద్య, ఆరోగ్యం,బాల్య వివాహలు నివారణవంటిరంగాల్లో అద్భుతమైన సేవలుఅందించారు.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిబాల బాలికలకి సురక్షిత, ఆనందకరమైన భవిష్యత్తును నిర్మించడముకోసం బాలల హక్కుల పరిరక్షణ మరియు బాలల చట్టాలు అమలలో కమీషన్ ప్రధాన లక్ష్యమని,ఉండవల్లి గాంధీబాబు పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ స్థాపకులు ఉండవల్లి గాంధీబాబుకు,సభ్యులుగా నియమించడం ఏజెన్సీలో అతిసామాన్యులు,మేధావులు,ఉద్యోగులు,విద్యావేత్తలు,మీడియా,అభ్యుదయవాదులు,అందరూ ఏక కంఠంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఇచ్చిన మాటకోసం!..నమ్మిన సిద్ధాంతం కోసం!..

**తెలుగుదేశంపార్టీ జెండాపట్టిన నేత!.. మన మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు!..**



వి.ఆర్.పురం,మార్చి(నేటి శుభోదయప్రతినిధి) :ఇచ్చినమాటకోసం,నమ్మినసిద్ధాంతంకోసం,ఊరికిచ్చిన మాటకోసం,తెలుగుదేశం పార్టీనేఊపిరిగా,తెలుగుదేశం పార్టీనేప్రాణంగా తెలుగుదేశం పార్టీ జెండాసాక్షిగా!తెలుగుదేశం పార్టీ అనే మొక్కను వరరామచంద్రాపురంలో నాటిన నిరంతర కృషీవలుడు ముత్యాల రామారావు,రాజకీయంఅంటే అధికారంకాదు అదిబాధ్యతనిసాటిచెప్పినగొప్పధీశాలి.నాటి జడ్పీ.టి.సి,ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదిరించి వరరామచంద్రాపురం,నుండి జడ్పీ.టి.సి,గా గెలిసితెలుగుదేశం పార్టీసత్తాసాటి నీరూపించిన వ్యూహకర్త మనముత్యాల రామారావు,అక్షరంఆయుధం అయితే అద్భుతమైన భవిష్యత్ ఉంటుందని నమ్మినమన ముత్యాల రామారావు,విద్యార్థినీ విద్యార్థుల కోసం జూనియర్ కాలేజీ వరరామచంద్రాపురం, మండలకేంద్రంలో తీసుకువచ్చేందుకు (ఏర్పాటుకు)ప్రస్తుత స్వర్గీయ బొర్రా అంజన్ రావు,తోకలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2002-2003లో జూనియర్ కాలేజీ ఏర్పాటులోకీలకంగా వ్యవహరించి మంచినిర్ణయంతీసుకున్నారు.అనంతరం శబరినదిపై భారీవంతెన నిర్మాణానికి తనదైన శైలిలోస్వర్గీయ బొర్రా అంజన్ రావు"త్రయం "అద్భుతకృషిచేసి, వంతెననిర్మాణం, జూనియర్ కాలేజీ ఏర్పాటుచేసి తనదైన ముద్ర వేసుకున్నారు.సామాజిక రుగ్మతలను చక్కదిద్దిననేర్పరి వడ్డీసంఘానికిదిక్కూచి, ఎవరికి ఆపదవచ్చినా!వెంటనడిచి నేనున్నాను,అంటూ మనోధైర్యాన్ని నింపిన మనరామారావుఅన్న అందరికీ ఆదర్శం.అందరినీ చిరునవ్వుతో పలకరించే అందరివాడు,ఆయన ఆశయాలస్ఫూర్తి,అనంత ధర్మం తెలిసినవాడు.మనముత్యాల రామారావు అన్న!అందరి మనస్సులు గెలిచిన రాముడిగా వరరామచంద్రాపురం,చరిత్ర పుటాల్లో మీపేరుశాశ్వితం.ఇదే మేము నీకిస్తున్న అద్భుతమైన గౌరవంఅన్నా అంటూ మండల ప్రజలు కోరుతున్నారు. ధైర్యం,శక్తి,ఆభగవంతుడు నీకివ్వాలని,

## ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం ద్వారా లబ్ధిదారుల గృహాలకు తాళాలు అందజేసి

**, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.); కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం ద్వారా 2.50 లక్షల గృహప్రవేశాల సోమవారం వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో బొంతు వీర లక్ష్మీ గృహప్రవేశ కార్యక్రమంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. లబ్ధిదారులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, పసుపు కుంకుమ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను ఇంటి తాళం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అందజేశారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలం అభివృద్ధి అధికారి (ఎం.పి.డి.ఓ.) అశోక్ కుమార్, హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు, టిడిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు,




జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డా. అడపా శ్రీనివాస్, కోరుకొండ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు ముక్కా రాంబాబు, జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై వైభవంగా చైత్రమాస బ్రహ్మోత్సవాలు



విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల చైత్రమాస కల్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజైన సోమవారం విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 8:00 గంటలకు మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అర్చక స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో మూలమంత్ర హవనములను పూర్తి చేశారు. బ్రహ్మోత్సవ వాహన సేవలో భాగంగా సాయంత్రం 5:00 గంటలకు శ్రీ స్వామివారు అమ్మవార్లతో కలిసి రావణ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహన సేవను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం 5:00 నుండి 6:00 గంటల వరకు ఉపాసన, బలిహరణ కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య జరిగాయి. అనంతరం స్వామివార్లకు హారతి, మంత్రపుష్పం సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు. నేటి రాత్రి 7:00 గంటలకు స్వామివారి ఆలయం వద్ద "రాయబారము" (ఎదుర్కోలు ఉత్సవము) నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 10:30 గంటలకు ఈ బ్రహ్మోత్సవాలకే అత్యంత ప్రధాన ఘట్టమైన "శ్రీ దుర్గామల్లేశ్వర దివ్య కల్యాణ మహోత్సవం" అత్యంత వైభవంగా జరుగుతుంది. కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఈవో అన్నారు.

## పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ తో అభివృద్ధి



విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోగల మూడు నియోజకవర్గాలలో పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పాట్నర్షిప్ కార్యక్రమాన్ని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచనలు మేరకు జోనల్ కమిషనర్లు నిర్వహించారు. సర్కిల్ 3 పరిధిలో గల ఆటోనగర్, సాయిబాబా కళ్యాణ మండపం లో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కే షమ్మీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్తోనే అభివృద్ధి సాధ్యమని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనతో బంగారు కుటుంబాలకు మార్గదర్శకుల సహకారంతో ఒక కుటుంబం అభివృద్ధి చెందుతుందని, అలా సమాజం అభివృద్ధి చెందుతుందని ద్వారా రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ గోపాల నాయక్, సర్కిల్ 3 సిబ్బంది పాల్గొన్నారు.

## 50 % వడ్డీ పై రాయితీకి నేడు చివరి అవకాశం

**ప్రజల సౌకర్యార్థం ఈ రోజు అర్ధరాత్రి 12 గంటల వరకు క్యాష్ కౌంటర్లు**

**అందుబాటులో కలవు: వివెంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆస్తి పన్నుపై 50% వడ్డీ పై రాయితీకి మంగళవారం చివరి అవకాశం అని, ప్రజల సౌకర్యార్థం ఈ రోజు అర్ధరాత్రి 12 గంటల వరకు క్యాష్ కౌంటర్లు అందుబాటులో కలవని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.ఇంటి పన్ను, ఖాళీ స్థల పన్ను బకాయిలు ఉన్నవారు వడ్డీ పై రాయితీ పొందాలంటే ఈ రోజు మాత్రమే చెల్లించాలని ఏప్రిల్ 1, 2026 నుండి 100% వడ్డీ పడుతుంది కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర కోరారు. ప్రజల సౌకర్యార్థం విజయవాడ నగర పరిధిలోగల చిట్టినగర్ కలరా హాస్పిటల్, హెచ్ బి కాలనీ, వివెంసి ప్రధాన కార్యాలయం, సత్యనారాయణపురం ఎకెటిపి స్కూల్, సింగనగర్ రైతు బజార్, పైకాపురం అపనా బజార్, పటమట సర్కిల్ కార్యాలయం, ఈఎస్ఐ హాస్పిటల్ దగ్గర, బి.వి.ఆర్ కాంప్లెక్స్ పటమట, సాయిబాబా గుడి వద్ద, కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎం స్కూల్ వద్ద ఉన్న క్యాష్ కౌంటర్లు ఈ రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉంటాయని, నగరంలోని 286 సచివాలయాలు కూడా ఉదయం 9 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు పన్ను చెల్లింపులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా విన్నవించారు.

### ప్రజల సమస్యను శాఖధిపతులు క్షేత్రస్థాయిలో

## పరిశీలించండి కమిషనర్ ధ్యానచంద్ర




ప్రజల సమస్యలను శాఖధిపతులే క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వతమైన పరిష్కారం అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను శాఖాధిపతులే క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి వారి సమస్యను అర్థం చేసుకొని ఆ సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందించాలని అన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఒక్క ఫిర్యాదును శాఖాధిపతులే ఫిర్యాదుదారునితో మాట్లాడి ఆ సమస్యను పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని, వారి అందిస్తున్న పరిష్కారాన్ని కూడా వారికి అర్థమయ్యేలా తెలియచేయాలని అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో మొత్తం 20 ఫిర్యాదులు అందగా అందులో అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 9, ఇంజనీరింగ్ 6, పబ్లిక్ హెల్త్ 4, రెవిన్యూ 1, ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు .ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జనరల్ ఏ రవీంద్రరావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గోపాలకృష్ణ, ప్రభాకర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి హరీష్, బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహావీర్ జయంతి సందర్భంగా

### కబేళా, చేపల మార్కెట్లు, మాంసపు దుకాణాలకు నేడు సెలవు

**: వివెంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- మహావీర్ జయంతి సందర్భంగా నగరంలో ఉన్న కబేళాకు ఈ రోజు సెలవు ప్రకటించారు. సోమవారం రాత్రి నుండి కబేళాలో ఎటువంటి జశీతువులను వధించుటకు అనుమతి లేదని, నగరంలో ఉన్న అన్ని చికెన్ షాపులు, మటన్ షాపులు, చేపల మార్కెట్లు తెరవటానికి అనుమతి లేదని అన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా జీవాలను వధించిన యెడల, లేదా షాపులను తెరిచిన మటన్, చికెన్, చేపలను అమ్మిన యెడల చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటారని కమిషనర్ ఆదేశించారు. కావున మటన్, చికెన్, చేపలు హోల్ సేల్, రిటైల్ వ్యాపారస్తులు అన్ని షాపులు మూసి వేయవలెనని ఆదేశించడమైనది.

# ఇన్సూరెన్స్ డబ్బు కోసం 'కిలాడీ' మహిళ డ్రామా..!!

**గుట్టురట్టు చేసిన కోరుకొండ పోలీసులు**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.,); ఇన్సూరెన్స్ సొమ్ము కోసం ఆశపడి సొంత ఇంట్లోనే దొంగతనం జరిగినట్లు హైడ్రామా ఆడిన ఒక మహిళ ఉదంతం తూర్పుగోదావరి జిల్లాలో కలకలం రేపింది. సినిమా ఫక్కీలో ప్లాన్ చేసి పోలీసులనే తప్పుదోవ పట్టించాలని చూసిన నిందితురాలి గుట్టును కోరుకొండ పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఛేదించారు కోరుకొండ మండలం కాపవరం గ్రామానికి చెందిన ముంద్రు పద్మ అనే మహిళ, గత రాత్రి తన ఇంట్లోకి నలుగురు దొంగలు చొరబడ్డారని, తన కాళ్ళు చేతులు కట్టేసి 200 గ్రాముల బంగారం, సెల్ ఫోన్ ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న వెంటనే నార్త్ జోన్ డి.ఎస్.పి కార్యాలయ సిబ్బంది హరీష్, రామన్న దొర ఘటనా స్థలానికి చేరుకుని ఆమెను రెస్క్యూ చేశారు.

### రంగంలోకి భారీ బృందం

ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ , నిందితులను పట్టుకోవడానికి సిసిఎస్ డిఎస్పిసుభాష్, ఇన్చార్జి డి.ఎస్.పి రామకృష్ణల పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం రంగంలోకి దిగి దర్యాప్తు ముమ్మరం చేశాయి.

### కుక్క ఇచ్చిన క్లూ.. కెమెరా ఫుటేజ్ షాక్!

దర్యాప్తులో డాగ్ స్క్వాడ్‌కు చెందిన పోలీస్ శునకం నేరుగా ఇంట్లోకి వెళ్లి, పోయిందన్న సెల్ ఫోన్‌ను అక్కడే గుర్తించడంతో పోలీసులకు అనుమానం మొదలైంది. వెంటనే టెక్నికల్ టీమ్ సీసీ ఫుటేజీని, నెట్ కనెక్షన్‌ను పరిశీలించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి:ముందస్తు ప్లాన్ పద్మ స్వయంగా ఇంటిపై ఉన్న ఫైబర్ నెట్ కేబుల్ కట్ చేసి సీసీ కెమెరాలు పనిచేయకుండా చేసింది.ఇంట్లోని కెమెరాలకు క్లాత్ అడ్డు వేసి, లోపలి గొళ్ళెమును కట్టర్‌తో తానే కట్ చేసుకుంది. ప్లాస్టిక్ తాడుతో తన కాళ్లను తానే కట్టుకుని, ఎవరో కట్టేసినట్లుగా సీన్ క్రియేట్ చేసింది.నిందితురాలి ఒప్పుకోలు తన దగ్గర ఉన్న బంగారంపై ఇన్సూరెన్స్ ఉందని, దొంగతనం జరిగిందని నమ్మిస్తే భారీగా డబ్బు వస్తుందనే దురాశతోనే ఈ నాటకానికి తెరలేపినట్లు విచారణలో పద్మ అంగీకరించింది. తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులను ఇబ్బంది పెట్టినందుకు ఆమెపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ అభినందనలు కేసును అత్యంత వేగంగా, చాకచక్యంగా ఛేదించిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రజలు ఇలాంటి తప్పుడు ఫిర్యాదులతో సమయాన్ని వృధా చేయకూడదు. వేసవి సెలవుల్లో బయట ఊర్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను జాగ్రత్త చేసుకోవాలి, అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు.

# చంద్రబాబుతోనే పేదల సొంతింటి కల సాకారం

**కడప జిల్లా ఇన్ఛార్జి మంత్రి సవిత**

**పేదలకు తొలిసారి పక్కా ఇళ్లు నిర్మించిన అన్న ఎన్టీఆర్**

**2014-19లో భారీఎత్తున ఎన్టీఆర్**

**ఇళ్లు, టిడ్కో ఇళ్ల నిర్మాణాని శ్రీకారం**

**90 శాతానికి పైగా టిడ్కో ఇళ్ల పనులు పూర్తి**

**-చేతకాని జగన్ రాకతో టిడ్కో ఇళ్లు ఎక్కడవక్కడే,**

**చివరికి కడపలోనూ ఇళ్లు పూర్తిచేయడంలో విఫలం**

**నేడు రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల టిడ్కో ఇళ్లు**

**లబ్ధిదారులకుఅందజేత**

**టౌన్ షిప్పుల మాదిరిగా టిడ్కో రహదారులు : మంత్రి సవిత**

**లక్ష్మీనగర్ లో ఘనంగా టిడ్కో ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాలు**



కడప, మార్చి 30(అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పేదల సొంతింటి కల సీఎం చంద్రబాబు నెరవేర్చారని, టిడ్కో గృహ సముదాయాలను విశాలమైన రహదారులు, మెరుగైన సౌకర్యాలతో లబ్ధిదారులు అందజేశారని జిల్లా ఇన్ఛార్జి మంత్రి, రాష్ట బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. టౌన్ షిప్ మాదిరిగా టిడ్కో గృహ సముదాయలను అభివృద్ధి చేశారన్నారు. 2019 నాటికే టిడ్కో ఇళ్లన్నీ 90 శాతం పనుల పూర్తయ్యాయని, తరవాత వచ్చిన జగన్ మిగిలిన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయడంలో విఫమయ్యారని మండిపడ్డారు. చివరికి కడపలో టిడ్కో ఇళ్లను సైతం పూర్తిచేయాలని చేతకాని నాయకుడు జగన్ అని తీవ్రంగా విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం రాకతోనే పేదలకు టిడ్కో ఇళ్లు అప్పగించే పని చేపట్టామన్నారు. నగరంలోని లక్ష్మీనగర్ లో సోమవారం టిడ్కో గృహ సముదాయాల్లో లబ్ధిదారులతో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మాధవీరెడ్డితో కలిసి ఇన్ఛార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, దేశంలో మొట్టమొదటిసారిగా పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తిగా పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు 2014-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ ఇళ్లు, టిడ్కో ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. పేదల సొంతింటి కల టీడీపీ, కూటమి ప్రభుత్వాలతో సాధ్యమన్నారు. సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి అని, వారి అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నారన్నారు. ఈ పథకాలను అందరూ అందుకున్నారా అంటూ సభకు హాజరైన మహిళలను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అందుకు వారంతా అందుకున్నామని తెలపడంతో, మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు.

### టౌన్ షిప్పులా టిడ్కో సముదాయం

పేదలు ఇల్లంటే ఏదో సాదాసీదాగా కాకుండా గౌరవ ప్రదంగా జీవనం సాగించేలా, అన్ని మౌలిక సదుపాయలు కల్పిస్తూ సీఎం చంద్రబాబు టిడ్కో గృహ సముదాయాలను నిర్మించారన్నారు. విశాల రహదారులు, డివైడర్లతో గేటెడ్ కమ్యూనిటీలు, టౌన్ షిప్పులు మాదిరిగా టిడ్కో గృహ సముదాయాలను తీర్చిదిద్దారన్నారు. అన్ని గృహ లబ్ధిదారులు పచ్చదనం పెంచేలా తమ ఇళ్ల ముందు మొక్కలు పెంచాలన్నారు.

### చేతకాని జగన్...

2019 ఎన్నికల తరవాత అధికారంలోకి వచ్చిన జగన్ టిడ్కో గృహ సముదాయాలను గాలికొలిలేశారని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కమిషన్ల కోసం టిడ్కో ఇళ్లకు రంగులు వేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. టిడ్కో గృహ సముదాయాల పేరుతో బ్యాంకుల తెచ్చిన రుణాలు దారి మళ్లించారు. దీంతో ఈ భారం లబ్ధిదారులపై పడిందన్నారు. అటు ఇళ్లు రాక ఇటు బ్యాంకుల నుంచి ఈఎంఐలు చెల్లించాలని ఒత్తిళ్లు రావడంతో లబ్ధిదారులు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. చిట్టచివరికి కడపలోని టిడ్కో ఇళ్లను

పూర్తి చేయలేని చేతకాని నాయకుడు జగన్ అని మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, టిడ్కో గృహ సముదాయాల్లో పనులు పూర్తి చేసి, సకల సౌకర్యాలతో లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తున్నామన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి టిడ్కో గృహ సముదాయాల్లో సామూహిక గృహ ప్రవేశాలే నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవీరెడ్డి మాట్లాడుతూ, పేదల సొంతింటి కల సీఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఆనాడు టిడ్కో ఇళ్లు ప్రారంభించింది సీఎం చంద్రబాబు అని, ఈనాడు వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసిన ఘనత కూడా ఆయనదేనని అన్నారు. అంతకుముందు టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు మంత్రి సవిత, ఎమ్మెల్యే మాధవీరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఇతర అధికారులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, టిడ్కో గృహ లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సొంతింటి కల సాకారమైన వేళ

**- జక్కంపూడిలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ**

**- గౌరవ పీఎం, గౌరవ సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు**

**వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి**

**- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదం స్ఫూర్తితో ముందుకెళ్లాలి**

**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే లు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్**




విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా గౌరవ పీఎం, గౌరవ సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేరిందని, సొంతిల్లు పొందిన ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ అన్నారు.సోమవారం జక్కంపూడిలోని ఎన్‌టీఆర్ నగర్‌లో జరిగిన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సొంతిల్లు అనేది జీవితకాల కల అని. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల కృషితో అది సోమవారం నెరవేరిందని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎక్కడా రాజీ పడకుండా కృషిచేయడం వల్ల ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. వివిధ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని. జక్కంపూడి ఎన్‌టీఆర్ నగర్‌లో 2,256 ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతోందన్నారు. మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తిచేసి రెండు మూడు నెలల్లో అందజేస్తామని వెల్లడించారు. ఒక్క రూపాయితోనే పొందిన 300 ఎస్ఎఫ్‌టీ ఇంటి మార్కెట్ ధర ప్రస్తుతం రూ. 12 లక్షలు ఉందని. అదేవిధంగా దాదాపు మూడున్నర లక్షలతో పొందే 365 ఎస్ఎఫ్‌టీ ఇల్లు రూ. 14 లక్షలు, దాదాపు రూ. 4 లక్షలతో పొందే 430 ఎస్ఎఫ్‌టీ ఇల్లు రూ. 17 లక్షల వరకు ఉందని వివరించారు. దీన్నిబట్టి ఏస్థాయిలో స్థిరాస్తి సొంతమైందో అర్థం చేసుకోవచ్చన్నారు. మంచి రహదారులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, డ్రెయిన్లు, పార్కులు ఇలా సకల సౌకర్యాలూ కల్పించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్ర లక్ష్యంగా వేస్తున్న అడుగుల్లో వడివడిగా నడవాలని సూచించారు. ప్రతిఒక్కరూ కాలనీలో పారిశుధ్యం బాగుండేలా చూడాలని.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా ప్రతినబూనాలని పేర్కొన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.ఎమ్మెల్యే బోండా ఉమా మాట్లాడుతూ చిన్నదో, పెద్దదో సొంతిల్లు ఉండాలనేది ప్రతిఒక్కరి జీవిత కల అని. ఆ కలను నెరవేర్చడం జరిగిందని బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. పేదవానికి పక్కా ఇల్లు ఉండాలనేది నాటి ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు సంకల్పించి అడుగులు వేస్తే చంద్రబాబు నాయుడు తన హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఇళ్లు కట్టించి ఇచ్చారన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇల్లు వస్తుందో రాదో అనే ఆందోళన లబ్ధిదారుల్లో ఉండేదని. మాటను నిలబెట్టుకుండా ఈ రోజు ఇళ్లను అప్పగించడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ పేదల అద్దె ఇంటి కష్టాలు తొలగాయని గద్దె రామ్మోహన్ అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుంచి శరవేగంగా ముందడుగు వేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి అప్పగించడం జరుగుతోందన్నారు. పూర్తయిన ఇళ్లు పూర్తయినట్లుగా వెనువెంటనే లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. సొంతింటిని పొందిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ బి.చిన్నోడు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) డా. డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు బి.రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కె.షమ్మీ, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడీ) ఎం.విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ అమృత్ ఇంచార్జ్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను ఇంటి వద్దనే వేరు చెయ్యాలి

**వివెంసి కమిషనర్ ధ్యానచంద్ర**



విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- ఇంటి వద్దనే వ్యర్థాలను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ రోడ్ బెంజ్ సర్కిల్, గాయత్రి నగర్, ఏలూరు రోడ్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మహాత్మా గాంధీ రోడ్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులతో మాట్లాడి, వ్యర్థాలను ఇంటి వద్దనే వేరు చేసి సేకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి, పొడి, చెత్త హానికర వ్యర్థాలు వాటికి కేటాయించిన చెత్తబుట్టలోనే ప్రజలు అందజేసేలా వారికి అవగాహన కల్పించాలని, ఇంటింటికి వ్యర్థాల సేకరణలో ఎరుపు, నీలం, పచ్చ రంగుల చెత్తబుట్టలను వాడి పారిశుధ్య కార్మికులకు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారుల నిరంతరణ పర్యకువేక్షణలో వ్యర్థాలను సంపదగా మారుస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ లో విజయవాడ ను సూపర్ స్వచ్ లీగ్ సిటీ గానే ఉంచాలని అన్నారు.

## డీ పాల్ పాఠశాల లో ముమ్మర తనిఖీలు

నేటి శుభోదయ-వెలుగోడు:నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర ) వెలుగోడు పట్టణం లోని డి పాల్ పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రం లో సోమవారం అధికారులు ముమ్మర తనిఖీలు చేశారు. ఈ పాఠశాల లో కొందరికి కాఫీలు అందిస్తున్నారనే వదంతులు రావడం , నేటి శుభోదయ మీడియా లో ప్రచురితం కావడం తో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి సంజామల ఎంఈఓ రమణారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ మాధవ , డిపోల్ పరీక్ష సెంటర్లో తనిఖీ నిర్వహించి ప్రతి పరీక్షా గదిని, ప్రతి విద్యార్థిని తనిఖీ చేసి పరీక్షలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. స్థానిక ఎంఈఓ 2 విధులు నిర్వహించడం జరిగినది.

## పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం, మార్చి 30( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పేదల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. సోమవారం గన్నవరం నియోజకవర్గం ఉంగుటూరు మండలం మానికొండ గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు నాదెళ్ల పద్మావతి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మించుకున్న నూతన గృహప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి గృహాన్ని ప్రారంభోత్సవం చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సురక్షితమైన, సౌకర్యవంతమైన సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పీఎంఏవై పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గృహసౌకర్యం కల్పించడం జరుగుతోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అనంతరం ఇంటిని పరిశీలించిన ఎమ్మెల్యే నిర్మాణ నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి, ప్రభుత్వ పథకాలపై



అవగాహన కలిగి వాటిని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా గ్రామంలోని ఇతర అర్హులైన కుటుంబాలు కూడా ప్రభుత్వ హౌసింగ్ పథకాల ద్వారా లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, ఎంపీడీఓ సత్య కుమార్, ఎమ్మార్వో విమలాకుమారి, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కొలుసు రవీంద్ర, మానికొండ గ్రామ టిడిపి అధ్యక్షులు యద్లపల్లి సాయిబాబు, షేక్ అజీజ్, షేక్ ఫిరోజ్, కుందేటి చంద్రశేఖర్, అరికట్ల రవికుమార్, బెజవాడ నాగేశ్వరరావు, తుమ్మల లత, దాసరి రవళి, పొట్లూరి భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కల కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- పేదల సొంత ఇంటి కలను తమ ప్రభుత్వం నెరవేరుస్తోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' పథకంలో భాగంగా ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు అందచేసే లక్షన్నర రూపాయలకు తోడుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్'లో భాగంగా మరో లక్ష రూపాయల వ్యయాన్ని జత చేసి మొత్తం రెండున్నర లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందచేస్తున్నామని చెప్పారు. సోమవారం ఉదయం తూర్పు లోని 5వ డివిజన్ క్రీస్తురాజుపురం, మొగల్రాజపురం బావి సెంటర దగ్గర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో భాగంగా నిర్మించిన ఖమ్మంపాటి భాగ్యలక్ష్మి ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో గద్దె రామమోహన్ పాల్గొన్నారు. అనంతరం డివిజన్‌లోని నిరుపేద కార్యకర్త అయిన లక్ష్మపురం సుబ్రమణ్యంకు జీవనోపాధి నిమిత్తం రూ.25 వేల విలువ చేసే ఇస్త్రిబండిని గద్దె తన సొంత నిధులతో కొనుగోలు చేసి ఉచితంగా అందచేశారు. బూతేగు దేవదాస్‌కు ఎగ్ కార్టును (గుడ్డుతో కూడిన ఆహార పదార్థాల బండి) ఎమ్మెల్యే గద్దె అందచేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అనే పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పథకంలో భాగంగా సొంత ఇంటి స్థలం ఉన్నవారు ఇళ్ళు నిర్మాణం చేయడానికి లక్షన్నర రూపాయలు అందచేస్తారన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరో లక్ష రూపాయలను కలిపి ఇంటి నిర్మాణదారులకు మొత్తం రూ.2.50 లక్షలు అందచేస్తున్నామన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు. రెండన్నర లక్షల రూపాయల వ్యయాన్ని కూడా లక్షా 60 వేలకు తగ్గించారని చెప్పారు. అందులో భాగంగా తన సొంత కంపెనీలైన భారతీ సిమెంట్, భారతీ స్టీల్‌ను అందచేశారన్నారు. మళ్ళీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే గద్దె కోరారు. ఎన్ని వేల మంది దరఖాస్తు చేసుకున్నా ఇంటి నిర్మాణానికి రుణం మంజూరు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బచ్చులకూర అజయ్ కుమార్, మమ్మునేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, నందిపాటి దేవానంద్, దోమకొండ రవి, చెన్నుపాటి ఉషారాణి, షరీఫ్, ఆంజనేయులు, కెనడి, చెరుకూరి మల్లిఖార్జునరావు, కోడూరు సుబ్రహ్మణ్యం, ఏసుపోగు కుమార్, వంకాలయలపాటి రాజేష్, కట్టెవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ.మైనర్ బాలుడికి చలానా విధిస్తున్న ఎస్సై సురేష్



నేటి శుభోదయ వెలుగోడు: నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర ): వెలుగోడు పట్టణంలో ఎస్సై సురేష్ ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో వాహనాల తనిఖీ చేస్తూ వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి తప్పనిసరి అని హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లకు బైకులు ఇవ్వరాదని మైనర్ డ్రైవింగ్ చేసే యువకులను పట్టుకొని చలానా విధించారు అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని పేర్కొన్నారు ప్రమాదాలు అరికట్టడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించడానికి వెలుగోడు పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ తో పాటు మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే ప్రమాదం ఎక్కువ ఉంటుందని వాహనదారులు ఇటువంటి వాటిపై శ్రద్ధ వహించి వాహనాలు నడపాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 528 కస్తూర్బా విద్యాలయాలలో అడ్మిషన్లకు ఆస్కారం

**1.16 లక్షల మంది విద్యార్థినులకు ప్రవేశ అవకాశం**
**ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నకు జయంత్ చౌదరి సమాధానం**




విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 528 కస్తూర్బా విద్యాలయాల్లో అడ్మిషన్లకు అవకాశం ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 587 విద్యాలయాలు మంజూరు కాగా, ప్రస్తుతం 528 పాఠశాలలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఆయా విద్యాలయాల ద్వారా 1.16 లక్షల మంది విద్యార్థినిలకు ప్రవేశం కలగనుందని మంత్రి చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) లోక్ సభలో కస్తూర్బా పాఠశాలల మంజూరు, మంజూరైన విద్యాలయాల్లో ఎన్ని అందుబాటులోకి వచ్చాయి? విద్యార్థినిలకు ప్రవేశాలు, తదితర వివరాలు కోరుతూ అడిగిన ప్రశ్నకు మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కెజిబివి ) పనితీరుపై ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది. గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల కోసం కేంద్రం భారీగా నిధులను మంజూరు చేసినట్లు వివరించారు. 2021-22లో రూ. 329.80 కోట్లు కేటాయించగా , 2023-24లో రికార్డు స్థాయిలో రూ. 749.97 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 464.10 కోట్ల (46,410.07 లక్షలు) నిధులను ఆమోదించినట్లు వివరించారు ఈ నిధులను సమగ్ర శిక్ష పథకం కింద విడుదల చేస్తున్నట్లు స్పష్టం చేశారు . రాష్ట్రంలోని 21 జిల్లాల్లో విస్తరించి ఉన్న ఈ విద్యాలయాల్లో మొత్తం 1,16,160 మంది విద్యార్థినులకు ప్రవేశం కల్పించే సామర్థ్యం ఉందని మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో గరిష్టంగా 51 పాఠశాలలు మంజూరు కాగా 48 అందుబాటులో ఉన్నాయన్నారు. నంద్యాల జిల్లాలో 47 మంజూరు కాగా 46 పని చేస్తున్నాయని, విజయనగరం జిల్లాలో 46 మంజూరు అయితే 43 పని చేస్తున్నట్లు వివరించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో 46 మంజూరు కాగా 43 పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. కర్నూలు జిల్లాలో మంజూరైన 42 పాఠశాలలు అన్నీ ప్రస్తుతం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్ర ప్రభుత్వ పరంగా మంత్రి జయంత్ చౌదరి అభినందించారు. విద్యాలయాల్లో విద్యుదీకరణ, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, అదనపు తరగతి గదులు, ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఏపీలోని అన్ని కస్తూర్బా విద్యాలయాలు శాశ్వత భవనాల్లోనే నడుస్తున్నాయని, ఇది విద్యార్థినుల భద్రతకు భరోసానిచ్చే అంశం అన్నారు. దశలవారీగా 6-8 తరగతుల స్థాయి నుంచి 12వ తరగతి వరకు (ఇంటర్మీడియట్) కస్తూర్బా పాఠశాలలను అప్‌గ్రేడ్ చేయడం జరుగుతుందని, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల (పీహెచ్‌సీ) కోసం అన్ని పాఠశాలల్లో ర్యాంపులు, ప్రత్యేక మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడం వంటి సౌకర్యాలు కల్పిస్తుండటం అభినందనీయమన్నారు. కేజీబివిలలో సౌకర్యాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే యాన్యువల్ వర్క్ ప్లాన్ ఆధారంగా ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు (పీఏబి) నిధులను కేటాయిస్తుందని, క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల ద్వారా విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తిని కాపాడుతున్నట్లు వివరంచారు.

# ఎస్సీ విద్యార్థుల విద్యకు 'సమగ్ర' భరోసా పీఎం శ్రీ పథకంలోనూ ప్రాధాన్యం

**నిధుల్లో 20 శాతం ఎస్సీలకే కేటాయింపు**
**ఎంపీ కేశినేని చిన్ని ప్రశ్నకు లోక్‌సభలో జయంత్ చౌదరి సమాధానం**

విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- దేశంలోని షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) విద్యార్థుల విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. 'సమగ్ర శిక్ష', 'పీఎం శ్రీ' వంటి పథకాల ద్వారా దళిత విద్యార్థుల సంక్షేమానికి భారీగా నిధులు వెచ్చిస్తోందని వివరించారు. ఎస్సీ విద్యార్థులకు విద్యాపరంగా అమలు జరుగుతున్న పథకాల వివరాలు తెలిపాలంటూ లోక్‌సభలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటుగా పలువురు ఎంపీలు సోమవారం అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖిత పూర్వక సమాధానంను కేంద్ర ప్రభుత్వం తరుపున ఇచ్చారు. ఎస్సీ విద్యార్థుల సంక్షేమం కోసం అమలవుతున్న అభివృద్ధి ప్రణాళిక (డీఏపీఎస్‌సీ) ప్రకారం.. విద్యాభివృద్ధికి కేటాయించిన మొత్తం వ్యయంలో కనీసం 20 శాతాన్ని ఎస్సీ విద్యార్థుల కోసమే ఖర్చు చేయాలని కేంద్రం స్పష్టం చేసిందన్నారు. గత కొన్నేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ విద్యార్థుల నమోదు సగటున 22 శాతానికి పైగా ఉందని, అదే నిష్పత్తిలో నిధుల వ్యయం జరుగుతోందని మంత్రి వివరించారు . 2024-25 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 2.77 కోట్ల మంది ఎస్సీ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. ప్రీ-స్కూల్ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులందరికీ సమాన విద్యావకాశాలు కల్పించడమే లక్ష్యంగా 'సమగ్ర శిక్ష' పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. జాతీయ విద్యా విధానం - 2020 లో భాగంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ నిధులు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతలకు కలిపి 2025- 26 సంవత్సరానికి గానూ రు.46744.23 కోట్లు మంజూరు కాగా రు.18.220.96 కోట్ల నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అమలు విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి సమగ్ర శిక్ష కింద రూ. 1,732.93 కోట్లు మంజూరు కాగా, రూ. 1,240.11 కోట్లు విడుదలయ్యాయని , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో 9,93,320 మంది ఎస్సీ విద్యార్థులు ఉన్నారని వివరించారు. అదే రీతిలో తెలంగాణాలో ఈ పథకం కింద రూ. 1,162.72 కోట్లు మంజూరు చేయగా , రూ. 988.79 కోట్లు విడుదల చేశారన్నారు. తెలంగాణా రాష్ట్రంలో 6,52,066 మంది ఎస్సీ విద్యార్థులు నమోదు చేసుకున్నారని తెలిపారు.

### పీఎం శ్రీ పథకంతో నూతన వెలుగులు

ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 2022 సెప్టెంబరులో 'పీఎం శ్రీ' పథకాన్ని కేంద్రం ప్రారంభించిందని మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. 2024-25 సంవత్సరానికి గానూ పి ఎం శ్రీ పథకం కింద దేశవ్యాప్తంగా 15.27 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు లబ్ధి పొందుతున్నారన్నారు. పీఎం శ్రీ పథకం ద్వారా




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024-25లో కేంద్ర వాటా కింద రూ. 294.12 కోట్లు విడుదలయ్యాయని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పీఎం శ్రీ పాఠశాలల్లో 1,52,133 మంది ఎస్సీ విద్యార్థులు చదువుకుంటున్నారని వివరించారు. రాష్ట్రాలు పంపే వార్షిక ప్రణాళికల ఆధారంగానే ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు నిధులను మంజూరు చేస్తుందని, దీనివల్ల క్షేత్రస్థాయి అవసరాలకు అనుగుణంగా నిధుల వినియోగం జరుగుతుందని మంత్రి జయంత్ చౌదరి తెలిపారు

## మహిళా వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు



నేటి శుభోదయ నంద్యాల :నంద్యాల జిల్లా ప్రతినిధి (నాగేంద్ర ):నంద్యాల టౌన్ 38వ వార్డు నందమూరి నగర్ నందు నివాసం ఉంటున్న పేద ముస్లిం మహిళా వివాహానికి స్థానిక మంత్రి వర్యులు చీ.వీ.ఎ.ఫరూక్ వారి కుమారులు చీ.వీ.ఎ.ఫిరోజ్, చీ.వీ.ఎ.ఫయాజ్ ఆదేశాల మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ వార్డు నందు ఎవరు మరణించిన, వార్డు నందు ఎవరి వివాహం జరిగిన వారికి ఆర్థిక సహాయం చేయడం జరుతుంది అని ఆయన అన్నారు.ఇప్పటికి దాదాపుగా వార్డు నందు 45 వివాహాలకు 30మంది మరణించిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కుటుంబ సభ్యులు మరియు స్థానిక టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన పి4లో స్కూల్ భవన నిర్మాణము, వంట షెడ్డు నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులకు సొంత నిధులు వినియోగించిన వీరన్న చౌదరికి ఎమ్మెల్యే బలరామకృష్ణచే ఘన సత్కారం



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జూ4 చేపట్టిన సందర్భంగా స్కూల్ భవన నిర్మాణము, వంట షెడ్డు నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులకు సొంత నిధులు వినియోగించిన రాజానగరం నియోజకవర్గ బిజెపి మాజీ ఇన్చార్జ్, సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరికి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సోమవారం రాజానగరం గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. నియోజకవర్గ అధికారులు, మండల మరియు పి 4 టీమ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి 4 ఫోర్ స్ఫూర్తితో వెదుళ్ళపల్లి స్కూలుకి వారి కుటుంబ సభ్యులతో మండలంలో స్కూల్స్ కి భవన నిర్మాణము చేశారు. అలాగే భోజనశాలకు కాంపౌండ్, వాల్ కు సొంత నిధులు వెచ్చించి తమ ఉదారత సాటిన నేపథ్యంలో నీరుకొండ వీరన్న చౌదరికి ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వీరన్న చౌదరి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బలరామకృష్ణకు, ఇతర నాయకులు, అధికారులకు తనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భార్యను పుట్టింటికి పంపాడు,ప్రేయసిని ఇంటికి పిలిచాడు

**- ఇద్దరి మధ్య గొడవ, కోపం ఆపుకోలేక**
**- ప్రేయసి ని ముక్కలు ముక్కలు గా నరికి ఫ్రిజ్ లో పెట్టాడు, శాడిస్ట్ ప్రియుడు**



విశాఖపట్నం, నేటి శుభోదయ :::ప్రేయసిని ముక్కలు ముక్కలుగా నరికి, ఆమె శరీర భాగాలను ప్రియుడు ఫ్రిజ్‌లో దాచి పెట్టిన దారుణ ఘటన విశాఖపట్నం జిల్లా గాజువాక ఎల్ వి నగర్‌లో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఇండియన్ నేవీలో ఎయిర్ క్రాఫ్ట్ టెక్నిషీయన్‌గా పనిచేస్తున్న రవీంద్రకు కైలాసపురానికి చెందిన వివాహితురాలు మౌనికతో వివాహేతర సంబంధం ఉంది. ఈ క్రమంలో రవీంద్ర భార్య పుట్టింటికి వెళ్లడంతో ఆదివారం ప్రియురాలు మౌనికను తన ఇంటికి రమ్మని పిలిచాడు. రాత్రి వరకు ఇద్దరూ సఖ్యతగానే ఉన్నట్టు తెలుస్తోంది. అయితే అర్ధరాత్రి వారిద్దరి మధ్య చిన్న పాటి వాగ్వాదం జరిగింది, మౌనిక డబ్బులు అడగడంతో క్రమేణా గొడవ పెద్దదైంది. దీంతో కోపంతో రగిలిపోయిన రవీంద్ర ఇంట్లో ఉన్న కత్తితో మౌనికను పొడిచి చంపేశాడు. ఆమె చనిపోయిన తర్వాత మృతదేహాన్ని నాలుగు ముక్కలుగా నరికి, సగ భాగాన్ని ఫ్రిజ్‌లో పెట్టేశాడు. మరో భాగాన్ని మూటకట్టి ఇంట్లోనే ఓ మూలన ఉంచాడు. తలా కాళ్ల భాగం పెందుర్తి దారపాలెం ప్రాంతంలో దహనం చేశాడు.అనంతరం నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి తాను చేసిన నేరాన్ని వివరించి, లొంగిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడు రవీంద్రను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేయడంతో, తనను మౌనిక డబ్బుకోసం తీవ్రంగా వేధిస్తోందని, తట్టుకోలేక హతమార్చానని అంగీకరించాడు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆశా కిరణం 'నారా లోకేష్' జాబ్ క్యాలెండర్‌కు సర్వత్రా హర్షాతిరేకాలు...'

**- రాజానగరం నియోజకవర్గ టీడీపీ యూత్ నాయకులు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఉగాది సందర్భంగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌కు రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనపై జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన టీడీపీ యువకులు, 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన మంత్రి నారా లోకేష్‌ను సేవలు కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు పలివెళ్ళ లక్ష్మణ్, చిటికెన కిరణ్ సాయి గౌడ్, మళ్ళ తేజ, యలమటి సురేష్, మళ్ళ శ్రీ లక్ష్మీనరసింహ, కన్నా చిన్నబాబు పాల్గొని మంత్రి లోకేష్ కార్యదీక్ష, అంకితభావాన్ని రాష్ట్ర ప్రజలు అభినందిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం నినాదాలతో పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఇకపై ప్రతీ ఏటా ఉగాదికి ఉద్యోగాల ప్రకటన పండుగగా మారాలని, రాష్ట్ర యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుందులూరులో గ్రామంలో ఘనంగా గృహాంప్రారంభించిన ఎం.పి.పి,కారం లక్ష్మి!...



వి.ఆర్.పురం,మార్చి 30(నేటి శుభోదయ ప్రతినిధి)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణ పథకంలో భాగంగా, మండలంలోని కుందులూరు పంచాయతీ పరిధిలో నిర్మించిన నూతన గృహాన్ని సోమవారం ఎం.పి.పి, కారం లక్ష్మి,సర్పంచ్ బంధం జయ,ఘనంగా ప్రారంభించారు.కుందులూరు గ్రామంలోలబ్ధిదారుడు పల్లెల బాపనమ్మ, నిర్మించుకున్న ఈఇంటికి ఆమె రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశం చేయించారు.పేదలసొంతింటి కలసాకారం అయింది.ఈ సందర్భంగా ఎం.పి.పి, కారం లక్ష్మి మాట్లాడుతూ, పేద ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గృహనిర్మాణ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ గూడు కల్పించేందుకు ప్రభుత్వం వచ్చే ప్రతి పథకాన్ని నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసిగృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆమె కోరారు.సొంత ఇంటిని ప్రారంభించుకోవడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక పంచాయతీ ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిరంతర పర్యవేక్షణ గ్రామాల్లో మంజూరైన మిగిలిన గృహాలను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ సూచించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సి.పి.ఎం,జిల్లా నాయకులు సోయం చిన్నబాబు,మాజీ సర్పంచ్ రవ్వ బుచ్చయ్య,రవ్వ బోయమయ్య, సోడి సుబ్బారావు, హౌసింగ్ ఏ.ఈ,రవికుమార్, వి.ఆర్వో అప్పారావు,అసిస్టెంట్ వి.ఆర్వో రవి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరంలో ఘనంగా పి4 కార్యక్రమ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**-ఆర్థిక అసమానతలను తొలగించి పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే పి4 లక్ష్యం**

**-పారిశ్రామికవేత్తలు సామాజిక బాధ్యతతో పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలి : ఎమ్మెల్యే యార్లగడ్డ**

**-దేశంలోనే మొదటిసారిగా కేసరపల్లిలో ఉచిత ఏఐ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం**



గన్నవరం, మార్చి 30 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సమాజంలోని ఆర్థిక అసమానతలను తొలగించి, పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఏపీ ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 కార్యక్రమం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గన్నవరం లోని రాయ్ నగర్ కళ్యాణ మండపంలో ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ కాలంలో ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా దాతల సహకారంతోనే పాఠశాలలు, ఆలయాల నిర్మాణాలు జరిగేవని, అదే స్ఫూర్తిని నేటి తరంలో మళ్లీ పెంపొందించడమే ఈ పథకం వెనుక ఉన్న అసలు ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. గన్నవరం నియోజకవర్గంలో అనేక చిన్న తరహా పరిశ్రమలు ఉన్నప్పటికీ, పి 4 కార్యక్రమంలో కంపెనీ యాజమాన్యాల భాగస్వామ్యం ఆశించిన స్థాయిలో లేదని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. పారిశ్రామికవేత్తలు నేను సైతం అంటూ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి, పేద కుటుంబాలను దత్తత తీసుకోవడం ద్వారా, సామాజిక అవసరాల తీర్చడంలో పాలుపంచుకోవడం ద్వారా నియోజకవర్గంలో మార్గదర్శుల సంఖ్య పెరుగుతుందని, తద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే మొదటిసారిగా గన్నవరం నియోజకవర్గంలోని కేసరపల్లిలో ఉచిత ఏఐ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కేంద్రం పనులు మార్చి నెలలోనే పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల కొంత ఆలస్యమైందని, కలెక్టర్ ఆదేశాల మేరకు హెచ్‌సీఎల్ ఫౌండేషన్ ఈ బాధ్యతను తీసుకుందని తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ షాహిద్ అందించిన వివరాల ప్రకారం ఏప్రిల్ 15 నాటికి ఈ ఏఐ శిక్షణ కేంద్రం అందుబాటులోకి వస్తుందని వెల్లడించారు. 90వ దశకంలో మెయిన్‌ఫ్రేమ్స్, కోబాల్ నేర్చుకున్న వారు ఏ విధంగా స్థిరపడ్డారో, నేడు ప్రపంచమంతా ఏఐ వైపు చూస్తున్న తరుణంలో ఈ శిక్షణ కేంద్రం స్థానిక నిరుద్యోగ యువతకు, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఒక గేమ్ ఛేంజర్ లా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తక్కువ ప్యాకేజీలకే పరిమితం కాకుండా ఉన్నతమైన ఐటీ ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ఇది అద్భుతమైన వేదిక అవుతుందని వివరించారు. పి 4 కార్యక్రమం కోసం హెచ్‌సీఎల్ కంపెనీ ఇప్పటికే 50 లక్షల రూపాయలు కేటాయించడం అభినందనీయమని పేర్కొంటూనే, ఇతర పరిశ్రమలు కూడా మరింత పెద్ద ఎత్తున సహకరించాలని కోరారు. అంతకుముందు, గన్నవరం మండలం దావాజీగూడెంలోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో హెచ్‌సీఎల్ ఫౌండేషన్, సోచారా, సంయుక్త సంస్థల ఆధ్వర్యంలో పి 4 పథకం కింద ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, గన్నవరం ఎండిఓ స్వర్ణలత, బుద్ధవరం గ్రామ సర్పంచ్ బదుగు బాలమ్మ,బాపులపాడు ఎండిఓ జోగేశ్వరరావు, వార్డెన్ కె.శోభా, హెచ్.సీ.ఎల్ టెక్ సంస్థ ప్రతినిధి శ్రీనివాసులు, సోచార సంస్థ ప్రతినిధులు చంద్రశేఖర్, వినీల, ఉదయ్ కిరణ్, టిడిపి నాయకులు గూడపాటి తులసిమోహన్, కొలుసు రవీంద్ర, చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్నా, చోడవరపు ధర్మారావు, బోడపాటి రవి, ముద్రబోయిన శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, బుస్సే నాగప్రసాద్, చల్లగుల్ల సందీప్, కొసరాజు సాయి, గండికోట గోవర్ధన్, గొంది శివ, షేక్ కరీముల్లా, జాస్తి మురళి, బోయపాటి మురళీకృష్ణ, మద్దుకూరి విజయకుమార్, కొమ్మురాజు సుధీర్, పుట్టా సురేష్, కుందేటి చంద్రశేఖర్, కాసర్నేని రంగబాబు, వీరమాచనేని సత్యప్రసాద్, దేవరపల్లి కోటేశ్వరరావు, బత్తిన అమల దాసు, కొల్లూరు చంద్రకాంత్, మాదల శ్రీనివాసరావు, పొట్లూరి ప్రసాద్, కుమార్, అట్లూరి శ్రీనివాసరావు, మొవ్వ వేణుగోపాల్, మల్లారెడ్డి కిషోర్, యంగ్ ప్రొఫెషనల్ పోతురాజు రాజేష్, మోదుగుమూడి సత్యనారాయణ,తంగిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లో పేదల కు సేవకులను గుర్తిస్తున్న అధికారులు

**సేవే మార్గం సేవే లక్ష్యం గా ముందుకు సాగుతున్న నిజామ్**

**బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజామ్ కు సేవా పురస్కారం**



నిజామ్ చేసిన సేవలకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించారు . బాపట్ల నేటి శుభోదయమార్చ్ 30 (రవి కిరణ్):గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందిన నిజామ్ లాభాపేక్ష లేకుండా సేవాపేక్ష ముఖ్యంగా ముందడుగు కూటమి పాలనలో అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతోంది అనేది ప్రతి ఒక్కరికి తెలిసిన అంశం. దీనిలో భాగంగా పేదలకు సేవ చేసిన వారిని గుర్తిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుంది. చందోలు గ్రామానికి చెందిన గన్ పంతులు కుమారుడు, బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నిజామ్ ఎన్నో సంవత్సరాల గా చేసిన సేవలను కూటమి ప్రభుత్వం గుర్తించింది. దీనికి అనుసంధానం గా ప్రభుత్వం రూపుదాల్చిన పి ఫోర్ పథకం ద్వారా కొన్ని కుటుంబాలను ఆయనకు దత్తత ఇచ్చారు. నిజామ్ చేసిన సేవలకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించారు. సేవే మార్గం సేవే లక్ష్యం గా ముందుకు సాగడం ఒక శుభపరిణామం అని ప్రశంసల వర్షం కురిపించారు. ప్రతి ఒక్కరు కూడా సేవ చేయటానికి నిజామ్ ని ఆదర్శంగా తీసుకోవాలి అని సూచించారు. నిజామ్ నైజం సేవకు మార్గం అంటూ అభినందనలు కురిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణంలోని 15వ వార్డులో ప్రభుత్వం, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ సంయుక్తంగా నిర్మించిన నూతన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది



బాపట్ల నేటి శుభోదయమార్చ్ 30: ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో కలిసి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొని, నూతన గృహాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పేదలందరికీ సొంత ఇంటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన ఇళ్లను లబ్ధిదారులకు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.సొంత ఇంటి యజమానులైన లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తాసిల్దార్ సలీమా, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు, తెలుగుదేశం ,జనసేన,బీజేపి నాయకులు కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు, సంపన్నులకు మధ్య వారధి పి4.

**బంగారు కుటుంబాల భవిష్యత్తుకు భరోసా.**

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**



విజయవాడ, మార్చి 30 (నేటి శుభోదయ):- పేదలకు సంపన్నులు సహాయం చేసేందుకు, తద్వారా పేదరికం లేని సమాజం నిర్మించాలనే ప్రధాన లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనల నుంచి ఉద్భవించిన పి-4 అనే కార్యక్రమం సోమవారంతో ఏడాది పూర్తి అయిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలోని ఎస్వీ కల్యాణమండపంలో పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్ షిప్ (పి-4) కార్యక్రమం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లైవ్ కార్యక్రమం వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నారైలు సహా పేదలకు మద్దతుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా పి-4 వేదికను వినియోగించుకోవచ్చన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించడమే పీ4 ముఖ్య ఉద్దేశమన్నారు. పి-4 కార్యక్రమంలో సంపన్నులు మరింత మంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వికసిత భారత్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్-2047ను రూపొందించారని అన్నారు. దీని సాధనకు అందరం సమన్వయంతో ఐకమత్యంగా కృషి చేద్దామన్నారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజన్-2020 అమలులోకి తెస్తే చాలామంది ఎగతాళి చేశారని, ఆయన విజనరీ అంటే ఏమిటో ఇప్పుడు హైదరాబాద్ చూస్తే అర్థం అవుతుందన్నారు. అమరావతి రాజధాని అభివృద్ధితో మన ప్రాంతం ఎన్నో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు నిలయంగా మారుతుందన్నారు. కష్టపడి ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించి అంచెలంచెలుగా ఎదగాలని సూచించారు. సోమరితనం విడనాడి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.పి-4లో నమోదు చేయకుండానే తను స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలు, ప్రతిభ కల విద్యార్థులకు ఉపకార వేతనాలు, పాఠశాలలలో క్రీడాసామాగ్రి ఇస్తున్నట్లు వెల్లడించారు..పి-4 ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రూ.5లక్షలు తన స్వంత నిధుల నుంచి ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సొమ్మును పకడ్బందీగా లబ్ధిదారుల జాబితా రూపొందించి, వారి ఆర్థిక ఎదుగుదల, ఉపాధి అవకాశాల కల్పనకు సద్వినియోగం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బంగారు కుటుంబాలకు సాయం చేసే సంపన్న కుటుంబాల మార్గదర్శులను ఘనంగా సత్కరించారు. ఇటువంటి కార్యక్రమాలు సహాయం చేయడానికి ముందుకొచ్చేవారిలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల), అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులను ఆదుకోవడం అభినందనీయం

**-ప్రముఖ సినీనటి జగదీశ్వరిదేవి**




విజయవాడ,మార్చి 30 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఉత్తమ నటుడుగా నంది అవార్డును అందుకున్న సయ్యద్ జాఫర్ అభినందనీయుడని ప్రముఖ సినీ నటి జగదీశ్వరిదేవి అన్నారు.రితికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 ఉగాది పురస్కారాన్ని ఆదివారం హైదరాబాద్ లో అందుకున్నారు. ఈ సందర్భంగా జగదీశ్వరిదేవి మాట్లాడుతూ నటుడుగా నిర్మాతగా షార్ట్ ఫీలిమ్స్, సినిమాలు నిర్మిస్తున్న డాక్టర్ సయ్యద్ జాఫర్ అభినందనీయడని అన్నారు. కళల పట్ల ప్రేమ, అంకిత భావం,తోటి నేటి నటీ నటులకు తన ఇంటిలోనే ఆశ్రమం కల్పించి నిత్యం షార్ట్ ఫీలిమ్స్, చిత్రాలు నిర్మిస్తూ కొత్త నటులకు అవకాశాలు కల్పించి నేను ఉన్నాను అని భుజం తట్టి ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమన్నారు. మరిన్ని చిత్రాలు, షార్ట్ ఫీలిమ్స్ నిర్మించి కొత్తగా వచ్చే నటి నటులకు అవకాశాలు కల్పించాలని కొరారు.రిత్విక ఫౌండేషన్ నంది అవార్డులను ప్రకటించి అన్ని రంగాలలోని ఉత్తమ వ్యక్తులను ఎన్నుకుని నంది అవార్డు, శాలువాలతో సత్కారించడం మంచి పరిణామమన్నారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్పా సేవ నిర్వాహకులు సూరాబత్తుని శ్రీనివాసరారావు, కపిల్ ఫౌండేషన్ అధినేత కపిలదేవ్, డాక్టర్ కందుకూరి విజయ్ మోహన్ పలువురు ప్రముఖులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి, దోసకాయలపల్లి సొసైటీల మహాజనసభ సందర్భంగా బకాయిల రికవరీపై అధికారుల దృష్టి..!!



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.)-:తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలంలోని దోసకాయలపల్లి, బూరుగుపూడి గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సొసైటీల్లో మహాజనసభ సోమవారం జరిగింది. సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్‌పర్సన్లు కంటే నాగకేశ్వరరావు, సూదిన గంగాధర్ ల అధ్యక్షతన ఈ సభ లు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కోటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దోసకాయలపల్లి సొసైటీ గతంతో పోల్చితే గణనీయంగా మెరుగుపడిందని తెలిపారు. గతంలో రూ.1 కోటి 79 లక్షలుగా ఉన్న బకాయిని నేటికి రూ.23 లక్షలకు తగ్గించగలిగామని వివరించారు. మిగిలిన



బకాయిని కూడా సంపూర్ణంగా రికవరీ చేయడానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు.బూరుగుపూడి సొసైటీని రూ.18 కోట్ల 50 లక్షల టర్నోవర్‌తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.1 కోటి 60 లక్షల బకాయి ఉందని, రాబోయే రోజుల్లో దాన్ని పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయడానికి సొసైటీ సిద్ధంగా ఉందని, ఎరువులు, విత్తనాలు, యూరియా సక్రమంగా సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే బూరుగుపూడి సొసైటీ ఆవరణంలో ఎన్టీఆర్ సుజల స్ట్రీమ్ పథకం కింద ఏటీఎం వాటర్ ప్లాంట్ ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరుగుపూడి సీఈవో సుదర్శన్ రావు, దోసకాయలపల్లి సీఈవో, శివ, సొసైటీ డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పర్మిట్ లేని వాహనాల బహిరంగ వేలం

**- రూ.10 లక్షలకు పైగా వసూళ్లు : ఆర్ సురేష్ (జిల్లా రవాణా అధికారి)**



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ :::జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో పన్ను బకాయిలు ఉన్నవి, ఫిట్‌నెస్, పర్మిట్ లేకుండా నిర్బంధించబడిన వాహనాలకు సంబంధించి బహిరంగ వేలం కార్యక్రమం సోమవారం రాజమహేంద్రవరంలో నిర్వహించినట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ ఈ వేలం ప్రక్రియ పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించామని, వివిధ కేటగిరీలకు చెందిన మొత్తం 36 వాహనాలను వేలం వేయగా, వాటి ద్వారా రూ.10,06,600/- మొత్తాన్ని వసూలు అయిందని, ప్రభుత్వానికి రావలసిన బకాయిల వసూళ్లలో భాగంగా ఈ చర్యలు చేపట్టామని, వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన పన్నులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, పర్మిట్లు వంటి నిబంధనలను సమయానికి పూర్తిచేయాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రవాణా శాఖ తరపున భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు,చర్యలు భవిష్యత్తులో కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడంలో భాగంగా చేపడుతున్న ఈ విధమైన చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి




పులిచెర్ల, మార్చి 39,(నేటి శుభోదయ) :గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక గురించి డిప్యూటీ ఎంపీడీవో హరికుమార్ సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి, జూనియర్ అసిస్టెంట్ జ్యోష్ణ, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొసమెరుపు ఈ శిక్షణ కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు ఎవరు హాజరు కాకపోవడం విశేషం.

## ఏపీలో ముగిసిన మావోయిస్టుల కథ

**ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లతో ఉనికి కోల్పోయిన పార్టీ**

**- మిగిలిన ఒకే ఒక్కడు చెల్లూరి నారాయణరావు**

**- నేడు దళంతో సహా డీజీపీ ముందు లొంగుబాటు**

అమరావతి , నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ"( ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: మావోయిస్టు రహిత భారత్ కోసం కేంద్రం ప్రారంభించిన 'ఆపరేషన్ కగార్' లక్ష్యాన్ని ఏపీ చేరుకుంది. మావోయిస్టు కేంద్ర కమిటీలో ఏపీ నుంచి మిగిలిన ఒకే ఒక్కడు చెల్లూరి నారాయణరావు కూడా లొంగిపోయేందుకు రంగం సిద్ధమైంది. మావోయిస్టు పార్టీ కీలక నాయకుల్లో చాలావరకూ ఇప్పటికే తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోవడంతో శ్రీకాకుళం జిల్లాకు చెందిన నారాయణరావు ఏపీ పోలీసులకు టచ్‌లోకి వచ్చారు. సంప్రదింపుల అనంతరం సోమవారం తన దళంతో సహా డీజీపీ ముందు లొంగిపోనున్నారు. దీంతో 1980 నుంచి మావోయిస్టు పార్టీకి పెద్ద దిక్కులా వ్యవహరించిన ఏపీ నాయకత్వం ఇక చరిత్ర పుటల్లోకి చేరబోతోంది.

### - నక్సలైట్ల నుంచి మావోయిస్టుల వరకూ

నక్సల్ బరిలో పుట్టిన విప్లవ పార్టీలో సభ్యుల్ని నక్సలైట్లుగా పిలిచేవారు. ఆ తర్వాత పీపుల్స్ వార్ గ్రూపుగా కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో దేశంలోని పలు రాష్ట్రాలకు



విస్తరించింది. ఉమ్మడి ఏపీ లో బలంగా ఉన్న మావోయిస్టులను అణచి వేసేందుకు గ్రేహౌండ్స్ ద ళాన్ని ఏర్పాటుచేసిన రాష్ట్ర పోలీసు శాఖ దేశంలోని పలు రాష్ట్రాల పోలీసులకు శిక్షణ సహకారం అందించింది. రాష్ట్ర విభజన తర్వాత గతేడాది నవంబరు మూడో వారంలో హిడ్మా ఎన్‌కౌంటర్‌తో సత్తా చాటింది. రాష్ట్రంలో ఒకప్పుడు మంత్రులు, ఐపీఎస్ అధికారుల్ని సైతం కాల్చి చంపిన మావోయిస్టులు తుపాకీ రాజ్యం స్థాపిస్తామని ప్రభుత్వాలకు సవాలు విసిరారు. తమ ఉనికి కోసం ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ ప్రజా ప్రతినిధులపై దాడులు చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలు విసిచారు. 2003లో సీఎం చంద్రంబాబుపై అలిపిరి వద్ద దాడి చేసిన మావోయిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచింది. తమ పార్టీకి అదే పెద్ద శాపమని మావోయిస్టులు గతంలో పేర్కొన్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదుల నుంచి దండకారణ్యంలో మావోస్టుల వరకూ అంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ప్రణాళికా బద్ధంగా శ్రమించింది. ఈ నెల 31లోపు దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పలుమార్లు ప్రకటించారు. అందుకు అనుగుణంగా ఆ పార్టీని చావుదెబ్బ తీశారు. ఈ క్రమంలో కేంద్రం విధించిన గడువు నాటికి ఏపీలో మావోయిస్టు నాయకత్వం తుడిచిపెట్టుకు పోయిందని ఏపీ పోలీసులు ప్రకటించనున్నారు.

